తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
07.12.2025
Follow :

# పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

- ఎన్నికల జరిగే కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
- రేషన్ దుకాణం ఆకస్మిక తనిఖీ



**నిజామాబాద్ బ్యూరో,జనంసాక్షి :** గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని నవీపేట్ మండలం అభంగపట్నం, ఎడపల్లి మండలం జానకంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం సందర్శించారు. పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్ల సంఖ్య, సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు స్థానాలకు మినహాయించి, మిగిలిన స్థానాలకు మాత్రమే ఎన్నిక జరపాలని, పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ప్రతి పోలింగ్ స్టేషన్ లో మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ ముగిసిన తరువాత జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలను ప్రకటించాలని, కోరంను సరిచూసుకుని ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియను నిర్వహించాలని, నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని, ఎన్నికల నియమావళి పక్కాగా అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా జానకంపేటలో సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తున్న ప్రక్రియను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో కూడా హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసి, ఓటర్లకు వారి ఈ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉందనే వివరాలు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**రేషన్ దుకాణం ఆకస్మిక తనిఖీ**

అనంతరం కలెక్టర్ ఎడపల్లి మండలం నెహ్రూ నగర్ లోని రేషన్ దుకాణాన్ని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్ధిదారులకు సన్న బియ్యం సజావుగా పంపిణీ చేస్తున్నారా లేదా అని పరిశీలన జరిపారు. రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలలోని సభ్యుల సంఖ్యకు అనుగుణంగా బియ్యం నిల్వలు కేటాయించబడ్డాయా అని ఆరా తీశారు. ఎంత పరిమాణంలో,ఎంత మందికి పంపిణీ చేయాల్సి ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పారదర్శకంగా బియ్యం పంపిణీ జరిగేలా చూడాలని రేషన్ డీలర్ కు సూచించారు.

# ఆదమరిస్తే అంతేసంగతులు

రోడ్డుపై ప్రమాదకరంగా డ్రైనేజీ కాలువ
తరచూ ప్రమాదాలు చేటుచేసుకుంటున్నా పట్టని అధికారులు



ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో మెయిన్ రోడ్డు నుండి 5వ వార్డుకు వెళ్లే దారి ప్రమాదకరంగా మారింది. డ్రైనేజీ మీద నిర్మించిన రోడ్డు ఒకవైపు కూలి పెద్ద గొయ్యి ఏర్పడిరది. దీంతో ఈ వార్డుకు వెళ్లే వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు.గతంలో ఈ దారి గుండా వచ్చే కార్లు,ద్విచక్ర వాహనాలు తోపాటు రాత్రి సమయంలో వార్డు వెళ్లే ప్రయాణికులు సైతం ఈ డ్రైనేజీలో పడి దెబ్బలు తలగడంతోపాటు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

–ముత్తారం(జనంసాక్షి):



# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు**

**బిచ్కుంద(జనంసాక్షి):**అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పేర్కొన్నారు. జుక్కల్ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు భారత సమాజానికి సమానత్వం, విద్య, న్యాయం, హక్కులు వంటి వాటిని అందించి ప్రతీ పౌరుడు స్వేచ్ఛగా జీవించేలా చేసిన మహానుభావులని,గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి సాధించాలన్న అంబేద్కర్ ఆశయాలకు అనుగు ణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని,సామాజిక సమానత్వం, విద్యా ప్రాధాన్యత, పేదల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చూపిన దారిలో నడుస్తామని అన్నారు

# స్వయం ఉపాధి వైపు యువత మొగ్గుచూపాలి

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ,డిసెంబర్ 6 (జనం సాక్షి)యువత ఉద్యోగాల తో పాటు స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలని అన్నారు. వేములవాడ పట్టణంలో కోరుట్ల బస్టాండ్ లో నూతనంగా ఏర్పటుచేసిన భీమన్న మెడికల్ ఫార్మసీ నీ శనివారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగాల తో పాటు స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలని కోరారు. మెడికల్ షాప్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించాలి

**పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన సీపీ అంబర్ కిషోర్ ఝూ**

**పెద్దపల్లి(జనంసాక్షి):** ఇటీవల నూతనంగా ప్రారంభించిన టువంటి పెద్ద పల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ను శనివారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో ఎన్నికల సరళి గురించి నామినేషన్ కేంద్రాలు(క్లస్టర్ల) వద్ద బందోబస్తు గురించి సమస్యత్మక పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయో




**'జనంసాక్షి' ఎఫెక్ట్**

# ప్రహరీ గోడ నిర్మాణ పనులను నిలిపివేయించిన కార్యదర్శి



ఆలూర్ లోని ఏడవ వార్డులో రోడ్డు స్థలాన్ని ఆక్రమించి మోచి సంఘం వారు ప్రహరీ గోడ నిర్మించడానికి చేస్తున్న యత్నాలను గ్రామ కార్యదర్శి రాజలింగం శనివారం నిలిపివేయించారు. రోడ్డును ఆక్రమించి గోడ నిర్మాణం చేస్తున్నారని వార్తకు స్పందించారు.మోచి సంఘం వారు ఆరు ఫీట్లు గల రోడ్డు స్థలాన్ని ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మించడానికి త్రవ్వకాలు చేశారు.రోడ్డు స్థలంలో అడ్డంగా గోడ నిర్మించడానికి సంఘం సభ్యులు ప్రయత్నించడంతో కాలనీ వాసులు సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో గ్రామ కార్యదర్శి స్పందించి మోచి సంఘం సభ్యులతో మాట్లాడి పనులు జరగకుండా అడ్డుకున్నారు.ఒకవేళ రోడ్డు స్థలంలో ప్రహరీ గోడ నిర్మిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామ కార్యదర్శి హెచ్చరించారు.

– ఆర్మూర్ (జనంసాక్షి):



## పివోలకు బ్యాలెట్‌పై అవగాహన

**ముత్తారం డిసెంబర్ 06(జనంసాక్షి)** గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించే పివో అధికారులు పోలింగ్ బ్యాలెట్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీఓ సురేష్ అన్నారు.జిల్లాలో మొదటి విడతఎన్నికల నేపథ్యంలో ముత్తారం మండల గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ విధుల్లో పాల్గొనే పివో అధికారులకు శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ మధిరంలో బ్యాలెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారుఎన్నికల పివోలు తోపాటు తదితరులు పాల్గొన్నారు

## అమరుడు ఈశ్వర చారికి కొవ్వొత్తుల నివాళులు

**జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్.**



**కరీంనగర్, డిసెంబర్ 06 (జనంసాక్షి):**ప్రభుత్వం బీసీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వ వైఖరికి నిరసనగా తమ ప్రాణాలను త్యాగం చేసిన ఈశ్వర చారి కి తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా శాఖ పక్షాన స్థానిక తెలంగాణ చౌక్ లో కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తాను బీసీలకు ప్రతి బడ్జెట్‌లో 20వేల కోట్ల రూపాయల నిధులు పెడతాం ఎంబీసీ మంత్రిత్వ శాఖను ఇస్తాం ప్రభుత్వ టెండర్లలో బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తాం ఇలా అనేక హామీలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రాకముందు హామీ ఇవ్వడం జరిగింది. కానీ బీసీల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు రావలసిన న్యాయమైన హక్కులను కాలరాస్తూ మోసపూరిత వైఖరి అవలంబించిందన్నారు జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, సీనియర్ నాయకులు చంటి శ్రీనివాస్, అధివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా నాయకులు రంగరవెల్లి లక్ష్మణ్, గాలిపల్లి రత్నాకర్ చారి, కొత్తూరు రఘు, గర్షగుర్తి విద్యాసాగర్, చారి, బసవేని రాజేందర్, హుస్నాబాద్ రాజ్ కుమార్, బాణాల కుమార్, గుండేటి తిరుపతి, మహమ్మద్ రజీ, పూసాల పవన్, జంగ అపర? సాగర్, కాంతాల రోజా రెడ్డి, పోతల రూప, హుస్సేన్, మడిపల్లి వినీత్, పూసాల రణదీర్ పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి

**వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం**

వేములవాడ రూరల్ (జనంసాక్షి): గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం పేర్కొన్నారు. రూరల్ మండలంలోని గ్రామాలలో శనివారం ఆయన ఎన్నిక నియమావాలిపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు ఎలాంటి విభేదాలు సృష్టించవద్దని, ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు.విద్వేష పూరిత పోస్టులు, అభ్యంతర కంటెంట్ ను షేర్ చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిమావళి ప్రతిష్టంగా అమలయ్యేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్స్ అమలుతో బానిస వ్యవస్థ

**సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు..**

**గోదావరిఖని, జనంసాక్షి :**4 లేబర్ కోడ్స్ అమలు–కార్మిక వర్గంపై ప్రభావం" అనే అంశం పైన శనివారం గోదావరిఖని శ్రామిక భవన్లో సెమినార్ నిర్వహించడం జరిగింది . ఇందులో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంలో ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ను అమలు చేయాలని నోటిఫికేసన్ ఇచ్చిందని, ఇది ఇవి అమలులోకి వస్తే కార్మిక వర్గానికి ఇప్పటివరకు ఉన్న హక్కులు, చట్టాలు, సౌకర్యాలు నిర్వీర్యం అవుతాయని అన్నారు 100 సంవత్సరాలుగా భారత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేయడంతో 8 గంటల పని దినం 12 గంటలుగా మారుతుందని, కార్మికుల సమ్మె చేసే హక్కు నిర్వీర్యం అవుతుందని, కొత్త యూనియన్ల రిజిస్ట్రేషన్ చేయించుకోవడం సాధ్యం కాదని, పాత యూనియన్ల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని, కార్మికుల సంక్షేమం పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, గ్రాడ్యుటి, సెలవులు, తదితర సంక్షేమ కార్యక్రమాలు ఉండవని అన్నారు భారత కార్మిక వర్గం అనేక పోరాటాలు, ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న ముఖ్యమైన హక్కుల్ని, సౌకర్యాల్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులు, బడా పెట్టబడుదారులకు కార్మి కుల శ్రమను యదేచ్ఛగా దోచుకొని గరిష్ట లాభాలు పొందడానికి ఈ లేబర్ కోడ్స్ ఉపయోగపడతాయని బిజెపి ప్రభుత్వం ప్రచారం చేస్తున్న విధంగా ఈ లేబర్ కోడ్స్ కార్మికులకు కానీ దేశ ప్రగతికి గాని ఉపయోగం లేవని అన్నారు. లేబర్ కోడ్స్ అమలతో మళ్లీ 100




సంవత్సరాల వెనక్కి తీసుకెళ్లి కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే వ్యవస్థను నెలకొల్పడానికే బిజెపి ప్రభుత్వం ఈ దుర్మార్గపు విధానాలకు సిద్ధమయిందని అన్నారు కేరళ తమిళనాడు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు లేబర్ కోడ్స్ ను అమలు చేయమని తీర్మానించాయని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ పార్టీ పరిపాలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్స్ వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. ఈ పరిస్థితుల్లో భారత కార్మిక వర్గం మరింత చైతన్య పూర్వకంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. గతంలో సమ్మె హక్కు లేదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ భారత కార్మిక వర్గం సమ్మె చేసి తమ సమ్మె హక్కుని కాపాడుకుందని, నేడు అదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో దేశవ్యాప్త పోరాటాలకు కార్మిక వర్గం సన్నద్ధం అవుతుందని ఆ దేశభక్తి యొక్క పోరాటంలో పెద్దపల్లి జిల్లా కార్మిక వర్గం పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, ఉపాధ్యక్షులు మెనీడే శ్రీనివాస్, ఎన్, బిక్షపతి, ఎం, రామాచారి, మేదరి సారయ్య, ఎండి, యాకుబ్, సిహెచ్, ఉపేందర్, జి, గోపాల్, ఆరేపల్లి రాజమౌళి, శ్రీనివాస్, సంపత్, శ్రీహరి, ఎన్, నరసయ్య, కిషన్ నాయక్, జె, కొమరయ్య పాల్గొన్నారు.




## 'గాయత్రి' విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందచేత

పెద్దపల్లి,డిసెంబర్ 06(జనంసాక్షి) : సమికృత జిల్లా కలెక్టర్ నందు శుక్రవారం పెద్దపెల్లి టాస్క్ రీజనల్ సెంటర్ ఆధ్వర్యంలో నిన్న నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాల నుండి ఐదుగురు విద్యార్థినులు డి.స్రవంతి, సానియా తరణం, కే.శశాంక, కే . మానస వీరికి టాటా ఎలక్ట్రానిక్స్ లోను మరియు నాజరిన్ సుల్తానా ఆప్టికల్ హెల్త్ సొల్యూషన్స్ మరియు టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీలో ఉద్యోగాలు సాధించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కి విద్యార్థులు కృతజ్ఞతలు చెప్పారు. ఉద్యోగ నియమక పత్రాలను అందుకున్న విద్యార్థినులను గాయత్రి విద్యాసంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ ప్రిన్సిపల్ జే .రవీందర్, మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**బిచ్కుంద డిసెంబర్ 06 (జనంసాక్షి)**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మున్సిపాలిటీ కేంద్రంలో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాముల పూజా కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం అయ్యప్ప స్వాములు ఏర్పాటు చేసిన భిక్షను స్వీకరించారు.

## సర్పంచ్ అభ్యర్తులు 118.. వార్డు సభ్యులు 566

ఎంపీడీవో దివ్యదర్శనంరావు

**సుల్తానాబాద్,డిసెంబర్ 06(జనంసాక్షి) :**

మండలంలోని 27 గ్రామాలకు గాను స్కూటీని అయిన తర్వాత సర్పంచ్ అభ్యర్తులు 118,వార్డు సభ్యులు 566 మంది బరిలో ఉన్నట్లు ఎంపీడీవో దివ్యదర్శనరావు తెలిపారు.మండల పరిధిలోని



గ్రామపంచాయతీ ఎన్నికల కొరకు వేసిన నామినేషన్ల, స్కూటీని పూర్తి అయిన తర్వాత సర్పంచ్ అభ్యర్థులు 118 మంది, వార్డు సభ్యలు 566 మంది నామినేషన్లు చెల్లుబాటు అయినట్లు తెలిపారు. వార్డు సభ్యులు నామినేషన్లలో గర్రెపల్లి గ్రామంలో ఒకటి మంచిరామి గ్రామంలో రెండు నామినేషన్లు తిరస్కరించబడ్డాయని,27 సర్పంచ్ పదవులకుగాను నారాయణపల్లి గ్రామంలో ఒకే నామిషన్ వచ్చిందన్నారు. 246 వార్డులకు కాను 245 వార్డులలోనే నామినేషన్లు దాఖలు అయినట్లు,245 వార్డులకు గాను 39 వార్డులలో సింగిల్ నామినేషన్ వచ్చిందని ఎంపీడీవో దివ్యదర్శనరావు స్పష్టం చేశారు.



## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించాలి

అధికారులను అడిగి తెలుసుకొని పలు సూచనలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు, అదేవిధంగా రౌడీషీటర్ల వివరాలు తెలుసుకొని వారి కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది తమతమ గ్రామాల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, రికార్డుల నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని, విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రజల భద్రత శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## ఈశ్వరాచారి కుటుంబానికి రూ. కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

**బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉష డిమాండ్**



**పెద్దపల్లి రూరల్,డిసెంబర్ 06(జనంసాక్షి) :**

బీసీ రిజర్వేషన్ల కోసం హైదరాబాద్‌లో ఆత్మాహుతి చేసుకున్న ఈశ్వరాచారి కుటుంబానికి ప్రభుత్వం రూ. కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్ పర్సన్ దాసరి ఉష డిమాండ్ చేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసి బీసీల పట్ల జరుగుతున్న సామాజిక దాడులను వెంటనే నిలిపివేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.ఇటీవల నల్గొండ జిల్లా కేంద్రంలో జనరల్ స్థానంలో పోటీకి నామినేషన్ వేసిన బీసీ అభ్యర్థి భర్త పట్ల జరిగిన అనాగరిక సంఘటన సభ్య సమాజానికి సిగ్గుచేటన్నారు. బీసీ రిజర్వేషన్లను కోరుతూ ఈశ్వరాచారి ఆత్మబలిదానం తీవ్రంగా కలచి వేసిందన్నారు. ఘటనకు బాధ్యత వహిస్తూ బాధిత కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియాతో పాటు, వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్ల పేరిట కల్లబొల్లి కబుర్లు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు. బీసీ బిడ్డలు ప్రాణాలను తీసుకొని బొందలో పడటం కాదని, ఆ పార్టీలనే బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. బీసీలను సంఘటితం చేస్తూ ఒక్కతాటిపైకి తీసుకువచ్చి బీసీ రిజర్వేషన్లు సాధిస్తామని పేర్కొన్నారు. ఇందుకు గాను బీసీ బిడ్డలు ఇంటికొకరు ఉద్యమ బాట పట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు. బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కొండి సతీష్, జిల్లా కన్వీనర్లు సలేంద్ర కొమురయ్య, సిరవేని స్వప్న, మిట్టపల్లి శ్రీనివాస్, కలవేని రవి, విశ్వకర్మ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 26 న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

వేములవాడ, డిసెంబర్ 6 (జనంసాక్షి):రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ఆధ్వర్యంలో ఈ నెల 26 న శుక్రవారం ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించనున్నారు. ఈ మేరకు వేములవాడ పట్టణంలోని మాతృశ్రీ హాస్పిటల్ లో ఏర్పాట్లు చేస్తున్నారు. ఆపరేషన్ చేయించుకోవాలనుకునే వారు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు




జిరాక్స్ ప్రతులు, రూ. 220 రక్తం పరీక్ష కోసం చెల్లించాలి. తినడానికి ఒక ప్లేట్, గ్లాస్, రెండు దుప్పట్లు వెంట తీసుకురావాలని, ఉచిత బోజన వసతి కల్పించడం జరుగుతుంది అన్నారు.కంటి ఆపరేషన్ చేయించుకునే వారిని వేములవాడ నుంచి రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచితంగా బస్సులో తీసుకువెళ్లి, మళ్లీ తీసుకురావడం జరుగుతుందని డాక్టర్ సంతోష్ కుమార్ అన్నారు. కావలసిన పత్రాలు వెంట తీసుకురావాలి. 90003 02223,91776 81744,97044 28009 నంబర్లతో సంప్రదించాలని తెలిపారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళి







ముత్తారంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలోని మాతంగి రాజేందర్ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.గోదావరిఖనిలో అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆర్జీ.1 జీఎం ఆఫీస్ ముందు ఉన్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ , ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్ జీ వన్ ఏరియా కమిటీ ఆర్జీవన్ వైస్ ప్రెసిడెంట్ జనగామ నర్సయ్య అధ్యక్షతన జరిగింది.ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారుకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ ఘన నివాళులు అర్పించారు. ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు మచ్చ మహేష్ నివాళులు అర్పించారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆర్జీవన్ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి స్థానిక గోదావరిఖని సిఐటియు ఆఫీసులో శనివారం ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించడం జరిగింది, ఎన్టిపిసి పట్టణంలో డాక్టర్ అంబేద్కర్ కాలనీ, అన్నపూర్ణ కాలనీ లో, ఎఫ్ సి ఐ ఎక్స్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. జమ్మికుంటలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో సీనియర్ న్యాయవాది మోలుగూరి సదయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.ఎడపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం అంబేద్కర్ వర్ధంతి సందరరేగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం మౌనం పాటించి నివాళులర్పించారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాయకుడని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా శుక్రవారం బసుస్టాండ్ కూడలిలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వేములవాడ పట్టణంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నవభారత నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్బంగా ఘననివాళి తెలిపారు.భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు అంబేద్కర్ అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి బీజేపీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పెద్ద కొడప్గల్‌లో జరిగిన కార్యక్రమంలో అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జాంబవంత మాదిగ దండోరా సంఘం అధ్యక్షులు సర్వగల్ల రవీందర్ సూచించారు. శనివారం మండలంలోని కాటేపల్లి గ్రామ అంబేడ్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బీ.ఆర్ అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అంబేద్కర్ సంఘం నాయకులు అన్నారు శనివారం కొనరావుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా ఘననివాళి తెలిపారు.










## రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు పారమిత విద్యార్థి

### పాఠశాలల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు

**కరీంనగర్, డిసెంబర్ 06 (జనంసాక్షి):** ఈ నెల 7 నుండి 9వ తేదీ వరకు తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా లో జరగనున్న 69వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్ 14 (బాల బాలికల) చెస్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి సి. హెచ్ కశ్యప్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. అదేవిధంగా ఇటీవల స్థానిక అనూప్ చెస్ అకాడెమీలో జరిగిన అండర్ 14 ఉమ్మడి జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో సి. హెచ్ కశ్యప్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యాడు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి ని పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, వ్యాయామ ఉపాధ్యాయుడు సాజన్, రాజు లు పాల్గొన్నారు.





## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**కరీంనగర్, డిసెంబర్ 06 (జనంసాక్షి) :** శనివారం రోజు హుజరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు మానకొండూరు , తిమ్మాపూర్ మండలాల్లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న 421 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్, ప్రిన్సిపాల్, స్పెషలాఫీసర్స్ ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఇందులో భాగంగా ఎం జె పి బాలికలు మానకొండూరులో 94, జిల్లా పరిషత్ హై స్కూల్ మానకొండూరు లో 39, మోడల్ స్కూల్ తిమ్మాపూర్ లో 100, కేజీబీవీ తిమ్మాపూర్ లో 38, ఎం జె పి బాలికలు తిమ్మాపూర్ లో 40,సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ బాలికలు లో 110 పరీక్ష ప్యాడ్ లను విద్యార్థులకు అందించారు. ప్రిన్సిపాల్ జి. లావణ్య, ఎం. వనజ, పి. సరిత, సిహెచ్. మాధవి, స్పెషల్ ఆఫీసర్, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## కమాన్ పూర్ సర్పంచ్ భరిలో మహిళ "జ్యోతి"

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జనరల్ స్థానానికి కేటాయించగా మొత్తం 12 మంది బరిలో నిలిచారు. ఇందులో ప్రత్యేకత ఏమిటంటే 11 మంది మగాళ్లకు పోటీగా ఒక మహిళ బరిలో నిలవడం. ఆమె ఆర్యవైశ్య కమ్యూనిటీకి చెందిన పీజీ చదివిన విద్యావంతురాలు గుల్లం జ్యోతి. పార్టీ బలం, ధన బలం లేకున్నా రాజకీయాల్లో మార్పు తీసుకురావాలని తపనతో.. ప్రజలపై నమ్మకంతో ఎన్నికల బరిలో నిలవడం చర్చనీయాంశంగా మారింది. ఆమెకు ఎన్నికల అధికారులు ఫుట్ బాల్ గుర్తు కేటాయించగా తనదైన శైలిలో ప్రచారం చేసుకుంటూ వెళ్తున్నారు. మందు సీసాకు..పచ్చ నోటుకు ఓటును అమ్ముకొని అభివృద్ధిని అడిగే హక్కును కోల్పోవద్దని ప్రజలకు వివరిస్తూ.. గ్రామ అభివృద్ధి కోసం.. ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలను కోరుతూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు.






## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా
### గండి నారాయణ

రుద్రంగి (జనంసాక్షి):రుద్రంగి ముద్దుబిడ్డ ఆది శ్రీనివాస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా ఫుట్బాల్ పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి గండి నారాయణ వివిధ కుల సంఘాలను కోరారు. శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యుల అభ్యర్థులతో పాటు కార్యకర్తలతో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రభుత్వ విప్ రుద్రంగి ముద్దుబిడ్డ ఆది శ్రీనివాస్ బలపరిచిన అభ్యర్థిగా సర్పంచ్ పోటీల్లో ఉన్నానని తమ అమూల్యమైన ఓటు ఫుట్బాల్ పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.రానున్న రోజుల్లో వేములవాడ శాసనసభ్యులు శ్రీనివాస్ సహాయ సహకారాలతో రుద్రంగి గ్రామాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. గతంలో వార్డ్ మెంబర్గా పనిచేసిన అనుభవంతో గ్రామ సమస్యల పట్ల అవగాహనతో ఉన్నానని, అన్ని అభివృద్ధి పనులు చేస్తానన్నారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్, పాలకవర్గంని సన్మానించిన మాజీ ఎంపీపీ అక్క రాజు శ్రీనివాస్




**ముస్తాబాద్ డిసెంబర్ 6 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా గ్రామంలో గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎలక్షన్లలో భాగంగా గ్రామ ప్రజలందరూ కలిసి లంబడి తండా, ముదిరాజ్ యాదవ కుల సభ్యులందరూ కలిసి సర్పంచ్ అభ్యర్థిగా భూక్య సరిత రవి, నీ సర్పంచిగా ఎన్నుకోవడం జరిగింది అలాగే ఉప సర్పంచ్ గా కట్ట వేణు ను ఎన్నుకోవడం జరిగింది అలాగే మొత్తం వార్డులు 8 వార్డు సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సర్పంచ్ అభ్యర్థి భూక్య సరిత రవిని పాలకవర్గం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అక్క రాజు శ్రీనివాస్, కట్ట బాబురావు , వార్డు సభ్యులు లకావత్ శీను, నిమ్మల అనిత, ధరంసోత్ రేఖ, లకావత్ స్వరూప, రాగం దేవయ్య, మూడవత్ మౌనిక,లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలీ




**మెట్ పల్లి,డిసెంబర్ 6(జనం సాక్షి)** మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషాభారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా అన్నారు. శనివారం మెట్ పల్లి పట్టణంలో మండల పరిషత్ కార్యాలయ సమీపంలో గల అంబేద్కర్ పార్కులో అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరంమెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబొద్దిన్ పాషా మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశంలో అతిపెద్ద రాజ్యాంగం అమలు అవుతుందని అన్నారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించ దగ్గ విషయమని అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి దేశ పాలన సుభిక్షంగా జరుగుతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన హక్కులు కల్పించబడ్డాయి అన్నారు. ప్రతీ ఒక్కరూ రాజ్యాంగాన్ని అనుసరిస్తూ రాజ్యాంగం సక్రమంగా అమలు అయ్యే విధంగా సహకరించాలని కోరారు.

## దళితుల ఓట్ల కోసం 69 వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న అభ్యర్థులు



**ముస్తాబాద్ డిసెంబర్ 6 (జనం సాక్షి)**ప్రపంచ మేధా వి భారత రత్న బిఆర్ అంబే ద్కర్ 69 వ వర్ధంతి సంద ర్భంగా ముస్తా బాద్ మండల కేంద్రంలోని దళిత నాయకులు ఘనంగా నిర్వ హించారు. ఈ సంద ర్భం గా పిలిచిన రాణి నా యకులు దళితుల ఓట్ల కోసం అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొ న్న వివిధ పార్టీల సర్పంచి అభ్యర్థులు పాల్గొన్న నాయకులను చూసి ముస్తాబాద్ పట్టణంలో చర్చించుకు ంటున్నారు. దళితులంటే చిన్నచూపు చూడటం , దళితులపై దాడులు అవమా నాలు కొనసాగుతూనే ఉన్నాయి ఏ ప్రభుత్వానికి మాత్రం కనబడవు, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరు ఫలాలు రెండుసార్లు మాత్రమే గుర్తొస్తారని మేధావులు చర్చించుకుం టున్నారు దీన్ని ఒకసారి ప్రజలు గమనించాలి ఓట్ల కోసం ఇప్పుడు మాత్రమే కనబడతాం. ఐదేళ్లు మాత్రం మనం కనబడమని ప్రజలు గుర్తిరగాలి ప్రజల సమస్యలను పట్టించుకునే వ్యక్తిని గురించి మన ఆయుధము ఓటు హక్కును అంబేద్కర్ అందించిన ఓటు హక్కును ఇప్పుడే మనం ఆలోచించి వేయాలి ఓటు

## తుర్కపల్లిలో ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు సభ్యులు



**ముస్తాబాద్ డిసెంబర్ 6 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎలక్షన్ లో భాగంగా వార్డు సభ్యులుగా గూడెం వెంకటేష్ , ఏర్పుల సాయి తేజ లు ,ఏకగ్రీవంగా ఎన్నిక కాగా వారిని గ్రామ ప్రజలు సాలువతో సత్కరించారు.

# అంబేద్కర్ పేరు మీద ఎంత సేవ చేసినా తక్కువే




**ముస్తాబాద్ డిసెంబర్ 6 (జనం సాక్షి)**డా ,బాబాసాహేబ్ అంబేద్కర్ 69 వ వర్దంతి సంధర్భంగా తెలుగు మాదిగ మహ సంఘం ముంబాయి వారి ఆద్వర్యంలో దాదర్ చైత్యభూమి వద్ద అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా టి ఎం ఎం ఎస్ ఎం అడ్వైజర్ శ్రీ నాగెల్ల దేవానంద్ మాట్లాడుతూ.డా బాబా సాహేబ్ అంబేడ్కర్ మనకి చేసిన మేలు కు మనం ఏం సేవ చేసినా తక్కువే అన్నారు. అన్నధానం గురించి ప్రస్థావిస్తూ.ప్రతి సంవత్సరం డా, బాబా సాహేబ్ అంబేడ్కర్ వర్దంతి సందర్భంగా దేశంలోని ప్రతి ప్రాంతం నుండి లక్షలాది మంది అంబేడ్కర్ అభిమానులు డిశంబర్ 6 న దాదర్ లోని ఆయన సమాధిని దర్శించుకోవడానికి ఒకరోజు ముందునుండే వస్తుంటారు అందుకు శివాజీ పార్క్ లో మహారాష్ట్ర ప్రభుత్వం తరపున వారికి ఆశ్రయం కల్పించడం జరుగుతుంది. అందులో బాగంగా ముంబాయిలోని అనేక స్వంచ్ఛంద సంస్థలు , కుల సంఘాలు , రాజకీయ పార్టీలు ఆ దూర ప్రాంతాల నుండి వచ్చినటువంటి అంబేడ్కర్ అభిమానులకు అందరికీ ఫ్రీగా టీలు , టిఫిన్స్, బోజనాలు అందిస్తుంటాయి. అందులో బాగంగానే గత పది సంవత్సరాల నుండి తెలుగు మాదిగ మహాసంఘం ముంబాయి వారి ఆద్వర్యంలో మధ్యాహ్న బోజనం అందిస్తున్నాము. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మధ్యాహ్నం ఒక 1000 నుండి 1500 మందికి బోజనం అందించడం జరిగింది. ఇలాగే.ఇంకా మన తెలుగు స్వంచ్ఛంద సంస్థలు , కుల సంఘాలు అనేకం ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమానికి మద్దతుగా నిలవాలని నాగెల్ల దేవానంద్ కోరారు. టి.ఎం ఎం ఎస్ ఎం అధ్యక్షులు ఎరూల లక్మన్ మాటాడుతూ అంబేడ్కర్ గారిని ఒక కులానికో , మతానికో , ప్రాంతానికో , పరిమితం చేసి చూడవద్దని ఆయన రాజ్యాంగం ద్వారా ప్రతి మనిషికి , స్త్రీలకు , పురుషునికి , ప్రతి కులానికి , ప్రతి మతానికీ హక్కులను కల్పించి అందరూ సమానమే అనే విధానాన్ని తీసుకువచ్చారు. అందుకు ఆయనకు మనిషై పుట్టిన ప్రతిఒక్కరూ గౌరవం ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమి మహారాష్ట్ర శాఖ అద్యక్షులు నాగెల్ల దేవానంద్ , తెలుగు మాదిగ మహ సంఘం అద్యక్షులు ఎరూల లక్మన్ , ప్రధాన కార్యదర్శి గంటాని బాలకృష్ణ , కోశాదికారి గంగడోల్ల రాజారామ్, వైస్ ప్రెసిడెంట్ ఏనుగంటి నరేంద్ర , జాయింట్ సెక్రటరీ నల్లూరిబాబు, కార్యవర్గ సభ్యులు రగుట్ల బాలయ్య , ప్రముఖ సమాజ సేవకులు సచిన్ గైక్వాడ్ , శంకర్ సంటి , చిన్నిమిల్లి విజయదుర్గ , తెడ్డు బాబు సీనియర్ జనగం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకులు




**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 06 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 ప్రాజెక్టులో డా. బీఆర్ అంబేద్కర్ 69వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, మహానేత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్ఞానం, ఆయుధం, సమానత్వం, న్యాయం, స్వాభిమానానికి ప్రతిగా నిలిచారని, స్వాతంత్ర సమరయోధుడుగా, రాజ్యాంగ నిర్మాతగా, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడ్డారని కొనియాడుతూ, వారి సేవలను స్మరించుకోవాలని, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటం ప్రతితరం గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గని అధికారులు బొంకూరి మోహన్, భైరి రమేష్, కిషన్, అజయ్ కుమార్, క్రాంతికుమార్, ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, కార్మిక నాయకులు కొలీపాక సారయ్య, ఎం.ప్రభాకర్ రెడ్డి, నరేష్ కుమార్, టీ.ప్రవీణ్ రెడ్డి, కాంటేవాడ బుగ్గాజి తదితరులు ఉద్యోగులు పాల్గొన్నారు. 8వ కాలనిలో.... ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆకునూరి బాలంకూస్, ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కందుకూరి రాజరత్నం, ఇరుగురాల కిష్టయ్య, బొచ్చు శంకర్, మేకల సురేష్, బూడిద సంపత్, రామగిరి రమేష్, భోగే వెంకటేష్, బూడిద ఓదెలు, ఐరేని తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించండి హమీద్



**గంభీరావుపేట డిసెంబర్ 06జనం సాక్షి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా శనివారం రోజు హమీద్ ఆధ్వర్యంలో పాత్రికేయలం సమావేశం నిర్వహిం చారు, హమీద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరి చిన మహిళ సీనియర్ నాయకురాలు గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ గతంలో ఐదు సంవత్సరాలు ప్రాతినిధ్యం వహించి గంభీరావుపేట అభివృద్ధి కోసం కృషి చేసినటువంటి గంభీరావుపేట ఆడపడుచు గాండ్ల బాల లక్ష్మి కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రజలు ఆమెను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని, తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో వచ్చిన తర్వాత పేద బడుగు బలహీన వర్గాలకు వెలుగులు నింపడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని కోరారు, బాల లక్ష్మి మాట్లాడుతూ గంభీరావుపేట పట్టణ ప్రజలు గతంలో ఐదు సంవత్సరాలు సర్పంచ్ గా చేసిన అనుభవం ఉన్నది కావున గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం పనిచేస్తానని, గ్రామ శ్రేయస్సు కొరకు నన్ను ఆదరించాలని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది కావున అందరి సహకారంతో మాడల్ పట్టణంగా తీర్చిదిద్దుతారని, గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించాలని కోరారు, ఈ కార్యక్రమంలో హమీద్, టౌన్ అధ్యక్షుడు రాజు, మార్కెట్ డైరెక్టర్లు, ప్రభాకర్ లింగం, మాజీ వార్డ్ నెంబర్ నుసూర్, సీనియర్ నాయకులు బంగ్లా రాజు గౌడ్ రాజ శేఖర్, లక్ష్మీనారాయణ, వెంకటి, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు

# బీసీసీ సర్టిఫికెట్ మంజూరు చేయడంపై తొగర్రాయి గ్రామస్తుల ఆందోళన



సుల్తానాబాద్,డిసెంబర్ 06(జనంసాక్షి) : బీసీసీ సర్టిఫికెట్ మంజూరిపై తొగర్రాయిగ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తూ, స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి తహసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గుండా మురళి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఊట్కూరి శ్రీనివాస్ గౌడ్, కొమురయ్య, క్యా దాసి చంద్రమౌళి, కర్క శంకర్ రెడ్డి, తదితరులు మాట్లాడుతూ మండలంలోని తొగర్రాయి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బిసి మహిళకు రిజర్వు చేయగా, తొగర్రాయి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బీసీసీ అంటూ అక్రమ మార్గంలో సర్టిఫికెట్ పొంది, తోగరాయి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం సమంజసం కాదన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రిజర్వేషన్ అనుకూలించక మేము పోటీ చేయలేదని, ఈసారి బిసి మహిళా కు రిజర్వ్ కావడంతో తాము సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ వేస్తే, ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు అర్హత లేకున్నా బిసిసి క్రిస్టియన్ సర్టిఫికెట్ స్థానిక ఇన్చార్జి తహసిల్దార్ మంజూరు చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే సర్టిఫికెట్ రద్దు చేయాలని వినతిపత్రం సమర్పించారు. పరోక్షంగా పెద్దపల్లి ఎమ్మెల్యే సహకారం ఉందని వారు ఆరోపించారు. వేసిన నామినేషన్ వెంటనే ఉపసంహరించుకోకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం ఎన్నికల్లో రిజర్వేషన్ ఇస్తామని చెప్పిందని, కానీ బీసీలుగా నామినేషన్ వేస్తే, మా రిజర్వేషన్ కే తూట్లు పొడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశామన్నారు.బీసీలుగా మమ్మల్ని ఎన్నికల్లో పోటీ చేయడానికి మాకు వెసులుబాటు కల్పించాలని లేనియెడల తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు. ఇన్చార్జి తహసిల్దార్ గిరికి వినతిపత్రం అందజేశారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేయడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఎస్ఐ అశోక్ రెడ్డి ఇరువర్గాలను శాంతింప చేసి అందులో ఉన్న కార్యక్రమాన్ని విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో గ ర్రబెల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, కర్క శంకర్ రెడ్డి, కర్క దామోదర్ రెడ్డి, గుండ మురళి, సూర శ్యామ్, బొంగోని శంకరయ్య గౌడ్, ఊట్కూరి శ్రీనివాస్ గౌడ్, క్యా దాసి చంద్రమౌళి, ఊట్కూరి కొమురయ్య గౌడ్, కర్కరామచంద్ర రెడ్డి, కర్క భాస్కర్ రెడ్డి, గుండా తిరుమల, ఊట్కూరి తిరుమల, మాజీ ఎంపీటీసీ ఖ్యాదాసి మల్లమ్మ, ఊట్కూరి భూలక్ష్మి, తోపాటు తదితరులు పాల్గొన్నారు. ఇంచార్జ్ తహసిల్దార్ గిరిని వివరణ కోరగా, అన్ని కోణాలలో విచారణ చేసి సర్టిఫికెట్ మంజూరు చేశామన్నారు. సర్టిఫి కెట్ మంజూరులో ఎవరి నుండి ఎలాంటి ఒత్తిడి రాలేదని, స్పష్టం చేశారు.

# కక్షిదారుల కేసులు త్వరితగతిన పరిష్కారం చేసేందుకే నూతన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు



**సుల్తానాబాద్,డిసెంబర్ 06(జనంసాక్షి)** : కక్షిదారుల కేసుల సత్వర పరిష్కారం కోసమే సుల్తానాబాద్ లో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటు చేసినట్లు, కక్షిదారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కేసులను త్వరితగతిన పరిష్కారం చేసుకోవాలని హైకోర్టు జడ్జి లక్ష్మీనారాయణ అలిశెట్టి అన్నారు. శనివారం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రారంభోత్సవం చేయడానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లక్ష్మీనారాయణ అలిశెట్టి కి సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి భూమయ్య, ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పూల మొక్కలు అందజేసి ఆహ్వానించారు. గౌరవవందన స్వీకార కార్యక్రమ, అనంతరం, నూతనంగా ఏర్పాటుచేసిన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టును, ముఖ్య అతిథిగా హాజరైన హైకోర్టు జడ్జి లక్ష్మీనారాయణ అలిశెట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం, ఆయన మాట్లాడుతూ 1938,కు ముందు నిజాం కాలం నుండి ఈ కోర్టు పనిచేస్తుందని, విశాలమైన స్థలంలో ఏడు ఎకరాలలో కోర్టు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. గతంలో ఈ కోర్టు పరిధిలో మంథని, ధర్మారం, వరకు పరిధి ఉండేదని, నేడు నూతన కోర్టుల ఏర్పాటుతో సుల్తానాబాద్ కోర్టుకి మంచి పేరు ఉందని తెలిపారు. సుల్తానాబాద్ అంటేనే అన్నింటికీ అనుకూలమైన వనరులున్న పట్టణముగా ఉందన్నారు. అయినా కానీ ఈ కోర్టు పరిధిలో ఎక్కువ కేసులు ఉన్న దృష్ట్యా నూతన కోర్టు ఏర్పాటుకు ఇక్కడి బార్ సభ్యులు వినతి చేయడంతో వెంటనే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన కోర్టుకు పూర్తిస్థాయిలో సిబ్బందిని ఏర్పాటు చేసి జడ్జిని కూడా నియామకం చేస్తామని తెలిపారు. అప్పటివరకు సుల్తానాబాద్ సివిల్ జడ్జ్ ఇన్చార్జిగా ఉంటారని కక్షిదారులు తమ యొక్క కేసులను పరిష్కారం చేసుకోవాలని తెలిపారు. ఓదెల మండల కేంద్రంలో నూతన కోర్టు ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంత ప్రజలకు సులభమైన సౌకర్యం ఏర్పాటు జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు జడ్జి పుల్ల కార్తీక్, శ్రీనివాసరావు, పెద్దపల్లి జిల్లా జడ్జి సునీత కుంచాల, డిసిపి భూక్య రామ్ రెడ్డి, ఏసీబీ గజ్జి కృష్ణ, సీఐ సుబ్బారెడ్డి, ఎస్సైలు చంద్రకుమార్, ఏ జి పి దూ డెం ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్,భార్ సోసియేషన్ అధ్యక్షులు మేకల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, సీనియర్ న్యాయవాదులు బాలకిషన్ ప్రసాద్, దివాకర్ రావు, సర్వోత్తమ్ రెడ్డి, కోడం అజయ్, సత్యనారాయణ, మాదూరి ఆంజనేయులు, పడాల శ్రీరాములు, ఆవుల శివకృష్ణ, సామల రాజేంద్రప్రసాద్, గుడ్ల వెంకటేష్, రమేష్, రవీందర్, నరసయ్య, ఆవుల లక్ష్మీరాజ్యం,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జేఏసీ ఆధ్వర్యంలో ఈశ్వర చారీకి ఘన నివాళి



**బోధన్, డిసెంబర్ 6 ( జనంసాక్షి ) :** బోధన్ అంబేద్కర్ చౌరస్తా అమరవీరుల స్థూపం వద్ద బీసీ రిజర్వేషన్ల కోసం ఆత్మబలిదానం చేసుకున్న సాయిఈశ్వర చారికి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. ఈ సంద రరేగా బీసీ సంఘాల కన్వీనర్ గాండ్ల రవీందర్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మారోజు సుధాకర్ చారిలు మాట్లాడుతూ, స్వార్థ రాజకీయాలకు మరొక విశ్వకర్మ ముద్దుబిడ్డ ఆత్మాహుతి అయిపోయాడని ఆరోపించారు. బి.సి రిజర్వేషన్ ల సాధన కోసం అమరుడైన విశ్వకర్మ బిడ్డ సాయి ఈశ్వ రచారి అన్నారు. మోసాల, అబద్దాల ప్రభుత్వాల రాజకీయ కుట్రలను తిప్పికొడదామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గుమ్ముల నాయకులు పాల్గొన్నారు.


## ఏకగ్రీవంగా 14 వార్డు సభ్యురాలు ఎన్నిక

**రాయికల్ డిసెంబర్6 (జనం సాక్షి):**రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ లో 14వ వార్డు సభ్యురాలుగా సుతారి రోజా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**సుల్తానాబాద్,డిసెంబర్ 06(జనంసాక్షి) :** అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పలువురు అంబేద్కర్ వక్తలు పిలుపునిచ్చారు.అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం నేతలు మాజీ ఎంపీటీసీ సభ్యులు సంకనపల్లి లక్ష్మణ్, న్యాతరి ప్రభాకర్, న్యాతరి శ్రీనివాస్, రిటైర్డ్ ప్రొఫెసర్ రుద్రారపు కనకయ్య, ఆర్నకొండ నరసయ్య, చిలుక రాజేశం, ఆషాడం ముఖేష్, ఆరేపల్లి రాహుల్, మంథని రమేష్, బుసి పాక సుమన్, ఎనగందుల నాంపల్లి, తదితరులు మాట్లాడుతూ అంబేద్కర్ సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం కుల వివక్ష ఓటు హక్కు వంటి ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేశారని, భారతరాజ్యాంగాన్ని నిర్మాణం చేసి ప్రపంచవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ అందరివాడే ఆయన లేకుంటే నేటి చట్టాలు లేవని, రాజ్యాంగాన్ని మారిస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. రాజ్యాంగంలోని ప్రతి ఆర్టికల్ అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించడం కోసం రాశారని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు.

# జిల్లా స్థాయి బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శనలో విద్యార్థిని ప్రతిభ



**సుల్తానాబాద్,డిసెంబర్ 06(జనంసాక్షి) :** పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఎస్టీపీసీ లో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పూసాల ప్రభుత్వ పాఠశాలలో 8 వ తరగతి విద్యార్థిని పెగడ శ్రీనిధి తయారు చేసిన ఎమర్జింగ్ టెక్నాలజీ స్మార్ట్ క్లాస్ ప్రాజెక్టు ప్రదర్శించి ద్వితీయ స్థానం సాధించారు.మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనిధిని అభినందించారు.

# బోధన్ మండలంలో బడి బయట విద్యార్థుల సర్వే



**బోధన్, డిసెంబర్ 6 ( జనంసాక్షి ) :** రాష్ట్ర విద్యా సంచాలకుల మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు బోధన్ మండలంలో కొనసాగుతున్న బడిబయట పిల్లల సర్వేను క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లు (సీఆర్పీలు) సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు బోధన్ మండల విద్యాధికారి నాగయ్య గారు తెలిపారు. ఈ సర్వే కార్యక్రమం ద్వారా 6 నుండి 14 సంవత్సరాల వయస్సు గల బడి బయట ఉన్న విద్యార్థిని, విద్యార్థులను గుర్తించి, వారిని తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలనే లక్ష్యంతో జనవరి 12, 2026 వరకు కొనసాగుతుందని ఆయన వివరించారు. ఈ సందరరేగా ఈరోజు సీఆర్పీ విజయ్ ద్వారా పెంట కుర్దూ కాంప్లెక్స్ పరిధిలోని భవానిపేట్ గ్రామంలో బడి బయట ఉన్న పిల్లలను సర్వేను నిర్వహించడం జరిగిందని అక్షయ అనే విద్యార్థిని గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సమీపంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంగం పాఠశాలలో చేర్పించడం జరిగిందని మండల విద్యాధికారి తెలిపారు. ఇది ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంపొందించడంతో పాటు, ప్రతి బిడ్డకు విద్య అందించాలనే ప్రభుత్వ ఆశయానికి నిదర్శనమని ఆయన అన్నారు. బడిబయట పిల్లలు లేని మండలంగా బోధన్ మండలాన్ని తీర్చిదిద్దేందుకు సీఆర్పీలు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాలు మరియు గ్రామస్థులు సమన్వయంతో పనిచేయాలని మండల విద్యాధికారి శ్రీ నాగయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవానిపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కార్తీక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంఘం ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ పాల్గొన్నారు.

# క్షేత్రపర్యటనలో విద్యార్థులు




**సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 6 (జనం సాక్షి)**నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా నెహ్రూ పార్క్,పోలీస్ స్టేషన్ రైతు బజార్లను సందర్శించారు.స్థానిక నెహ్రూ పార్కులో విద్యార్థులు పార్కులోని రకరకాల ఆట వస్తువులతో ఆడుతూ, ఆనందంగా గడిపారు.. అలాగే పార్కులోని వివిధ రకాల మొక్కలను, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆనందించడం జరిగింది.తరువాత పోలీస్ స్టేషను సందర్శించి పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ కౌంటర్, రికార్డుగది,లాకప్ గదులను గురించి పోలీసు అధికారులను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు.అనంతరం రైతు బజార్ సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్, ఉపాధ్యాయులు కరుణ పాల్గొన్నారు.